# సణుగుడు

2వ పేజీ తరువాయి

నుంచి సాదా సీదా ఎమ్మెల్యేల వరకు తల నొప్పి కొనితెచ్చుకున్నట్లే లెక్క. అందువల్ల పెత్తనం చేయవల్సిన ప్రతి హోదాలోనూ వూసరవెల్లి వలె రంగులు మార్చుకునే వారిని, అమీబా వలె రూపం మార్చుకునే వారిని మాత్రమే నియమిస్తారు. నిటారుగా నిలబడే వెన్నెముక కల్గిన జీవులకు పెత్తనం చేసే అవకాశం ఇవ్వక పోవడం రాజకీయ నీతి. అవినీతి పరులైన జిల్లా పోలీసులపై ఎస్పీ గారు తీసుకున్న ప్రతి చర్యను నిష్ఫలం చేయడానికి పైనున్న మంత్రులు, అధికారులు కల్సి చక్రం అడ్డు వేయడం సహజం. దానికి బాధ పడి లాభం లేదు; నిరుత్సాహపడవల్సిన అవసరం అంతకంటే లేదు.

పోలీసు వ్యవస్థ కూడా ఈ సమాజంలో ఒక భాగమే; సమాజాన్ని పట్టి పీడించే ప్రతి అవలక్షణం ఈ వ్యవస్థను సైతం ఆశించి వుంటుంది. దాన్ని చక్కదిద్దడానికి ఏ ఒక్క వ్యక్తి - శక్తి చాలదు. వ్యక్తి ఎంత సమర్థుడైనా శక్తికి కొన్ని పరిధులు వుంటాయి. నియమబద్ధ చట్రంలో మాత్రమే పనిచేయవల్సిన వ్యక్తులకు మరీ ఎక్కువగా పరిమితులు వుంటాయి. సామాజిక క్షాళన ఒక నిరంతర ప్రక్రియ; ప్రొద్దున శుభ్రంగా స్నానం చేసినా సాయంత్రానికి మన శరీరంలోని నవ రంధ్రాలలోను మళ్లీ మురికి చేరినట్లే - ఎంత సంస్కరించినా సమాజాన్ని మళ్లీ, మళ్లీ మలినం ఆశిస్తూనే వుంటుంది. అట్లా గిన్నెను తోమినంత సులభంగా సమాజాన్ని చక్కదిద్దగల్గితే ప్రతి తరంలోను, ప్రతి యుగంలోను వందల మంది సంఘ సంస్కర్తల అవసరం వుండదు కదా? ఎందరు రాముళ్లు, కృష్ణులు పుట్టి గిట్టినా పురాణ కాలంలో ధర్మం నాలుగు పాదాల మీద నడవలేదు; ఎందరు రాజారామ్‌మోహన్‌రాయ్‌లు, గాంధీ మహాత్ములు జన్మించి, అంతరించినా ఇప్పుడు కూడా సంఘ నడవడిక గాటిన పడడం లేదు.

ఒక జిల్లా పోలీసు వ్యవస్థ పని తీరుకు - సంఘ సంస్కర్తల వుపమానం తేవడం అతిశయోక్తిగా, అదన ప్రసంగంగా కన్పడడం నిజమే. కాని ఏదైనా వ్యవస్థలో సంస్కరణ కోసం ప్రయత్నం ప్రారంభమైనప్పుడు దాని విజయ, వైఫల్యాలు అర్థం చేసుకోవాలంటే ఇంత నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకోవడం చాలా అవసరం.

ఎస్పీ గారు తమను ఏమీ చేయలేక పోయారనే చులకన భావం నెల్లూరులోని కొందరు పోలీసు అధికారులలో ఏర్పడి పోయింది; దాని ఫలితంగా వారిలో అహంకారం, అవినీతి మరింతగా కట్లు తెంచుకున్నాయి. అది చూసిన జనం ఎస్పీ గారి వైఫల్యాన్ని ప్రస్తావిస్తున్నారు.

అయితే కేవలం కొందరు అవినీతి పరులలో మార్పు తేలేక పోయినంత మాత్రాన ఎస్పీ శ్రీనివాసరెడ్డి వచ్చినప్పటి నుంచి పడిన శ్రమ వైఫల్యమైందని తేల్చి చెప్పడం సరికాదు. పోలీసు అనే పదానికి విలువ, గౌరవం, భయం సృష్టించడంలో ఆయన కృషి విజయవంతం అయ్యింది. నిన్న, మొన్న జరిగిన మండల ఎన్నికలలో కాని, పంచాయతీ ఎన్నికలలో కాని ఏ ఒక్క గ్రామంలో కూడా రవ్వంత రక్తపాతం కూడా జరగలేదంటే అది శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సమర్థత ఫలితమే! టౌన్లో రౌడీ పంచాయతీలు, గూండా గిరి చలామణులు టపీమని నిల్చిపోవడం ఆయన పుణ్యమే. ఎస్పీ ఆదేశాలు ధిక్కరించి కులం ప్రేరణతో, డబ్బు ప్రలోభంతో, రాజకీయ పలుకుబడితో మళ్లీ తమ ఉద్యోగాలలో కొనసాగుతున్న క్రింది స్థాయి అధికారులు సైతం పైకి బింకం ప్రదర్శిస్తున్నారే తప్ప - వారిలోనూ లోలోపల భయం పీకుతూనే వుందన్న మాట నిజం. ఏ చిన్న తప్పు చేసినా తమ జాతకాలు తారుమారవుతాయన్న వాస్తవం వారి మదిలో మెదలుతూనే వుంది. అందువల్లే అటువంటి వారంతా వొళ్లు దగ్గర పెట్టుకొని పని చేస్తున్నారు. బ్రాందీ షాపుల దగ్గర నెల మామూళ్లు దండడం, హోటళ్లలో చిల్లర పనులు చేయడం వంటివి ఎవరు ఎంత అడ్డుకట్ట వేసినా ఆగేవి కావు. బ్రాందీ షాపుల వారు నెల నెలా పొట్లం కట్టి డిఎస్పీలకు, ఇన్స్‌పెక్టర్లకు, స్టేషన్లకు తెచ్చి ఇస్తుంటే ఎవరు వద్దంటారు. వ్యాపారుల బలహీనత అది. పోలీసులతో పేచీ ఎందుకని వారు వద్దన్నా ఇచ్చి వెళ్లడం ఆనవాయితీ. అయితే ఇదివరకు ఈ లంచాల పుణ్యాన అర్ధరాత్రి వరకు బ్రాందీ అంగళ్ల తలుపులు బార్లా తెరిచి వుండేవి; ఇప్పుడు లంచాలు ఇస్తున్నా ఖచ్చితంగా నిర్ణీత సమయానికి మూతపడి పోతున్నాయి. ఎస్పీ అంటే అందరిలో వున్న బెదరుకు ఇది ఒక ఉదాహరణ మాత్రమే. లంచాలు తినడం నిల్పలేక పోయినా, లంచాల వల్ల జరిగే తప్పుడు పనుల నిల్పుదలలో ఇప్పటికీ శ్రీనివాసరెడ్డి కృషి వైఫల్యం కావడం లేదు. ఆ దృష్టితో చూసినప్పుడు ఎస్పీ గారు కాని, సాధారణ జనం కాని నిరుత్సాహపడవల్సిన అవసరం లేదు.

నిజానికి ఒకరిద్దరు అధికారులతో సర్వం సంస్కరింపబడి పోతుందని ఆశించడం భ్రమ. ఏదైనా సమష్టి కృషితోనే సాధ్యం. ప్రజల సహకారం లేనిదే ఏ అధికారి, సంఘ సంస్కర్త, రాజకీయవాది, ప్రభుత్వ నేత చేయగల్గింది ఏదీ లేదు. మంచి పనులు చేయడం మొదలు పెట్టేవారి వెనుక ప్రజా సమూహం అండగా నిలిస్తేనే సత్ఫలితాలు సాధిస్తాయి. ఎస్పీ గారు పోలీసు వ్యవస్థను సంస్కరించడానికి ప్రయత్నం ప్రారంభిస్తే అందరూ ఆహా అని నోరు తెరచుకుని చూశారు తప్ప, ఒకరైనా తమ చేయూత నిచ్చారా? పత్రికలు కాని, స్వచ్ఛంద సంస్థలు కాని, రాజకీయ పార్టీలు కాని, మేధావి వర్గాలుకాని నోరు విప్పి మాట్లాడారా? ఎవరికి వారు మనకెందుకొచ్చింది అన్న భావంతో ప్రక్కకు తొలగిపోవడం మన సమాజ నైజం. దానిలో మార్పు వస్తే తప్ప శ్రీనివాసరెడ్డి వంటి వారి కృషి సంపూర్ణ ఫలవంతం కావడం అసాధ్యం. అవినీతి పరులని తమకు తెల్సినా వారిని సంఘ బహిష్కారం చేయడం, వారి తప్పులు ఎత్తి చూపడం, ప్రజల మధ్య నిలబెట్టి ప్రశ్నించడం వంటి చర్యల ద్వారా ప్రజలు తమ సహకారం అందచేయవచ్చు. కాని అంత సాహసం చేయకల్గిన వారు మనలో ఎందరున్నారు?

* * *

కార్గిల్ యుద్ధంలో మరణించిన సైనికులకు దేశవ్యాప్తంగా ఏటువంటి సహాయ సానుభూతులు వ్యక్తమయ్యాయో ఇంకా జ్ఞాపకమే. మరణించిన ప్రతి సైనికుడిని ఒక అమర వీరుడిగా పరిగణించింది ప్రజానీకం. ఎందరో సామాన్యులు, విద్యార్థులు, రైతు కుటుంబీకులు, సంపన్నులు, సాధారణ ఉద్యోగులు తమ శక్తికి మించి సైనిక సహాయ నిధికి స్వచ్ఛందంగా విరాళాలు సమర్పించారు. సైనికుల మృత దేహాలకు అసాధారణ

తరువాయి 6వ పేజీలో



Registered : RN 1156 / 57 No. A.P. / VJA / 52 / 8 / 2000



## ప్రజల ప్రాణాలు

మొదటి పేజీ తరువాత

మందు లేదా నాణ్యత లేని మందు వారి ప్రాణాల మీదకు తెచ్చుకున్నా ఫర్వాలేదు కాని, తన బంధువులు మాత్రం నష్ట పోకూడదన్నది ఆయన తాపత్రయం. అందుకోసం ఢిల్లీ సర్కారులో తన పలుకుబడిని పణంగా పెట్టాడు. ఎంత క్రూరమైన రాజకీయ కుత్సితం ఇది? విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో, ఏలేరు కుంభకోణం విషయంలో, కృషి బ్యాంక్ మోసం విషయంలో, గ్యాస్ కేటాయింపుల విషయంలో, సేల్స్ టాక్స్ మినహాయింపుల విషయంలో... ఇట్లా లెక్కలేనన్ని సందర్భాలలో చంద్రబాబు తన మనషుల లాభం కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు బలి తీసుకుంటున్నారు. పైకి మాత్రం తన వంటి సత్యవంతుడు లేడని ప్రగల్భాలు పలుకుతున్నారు. జనం ఈ మోసం అర్థం చేసుకుంటే మాత్రం - చంద్రబాబు ఒక్క క్షణం మనిషిగా బ్రతకలేడు.

## సంస్మరణ



కీ.శే. అబ్బూరి వీరలింగేశ్వరరావు

జననం: 26.1.1942 - మరణం: 3.9.1999

మీరు మా నుండి దూరమై రెండు సం.లు గడచినా, మీ జ్ఞాపకాలతో నిత్యంస్మరిస్తూ ... మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుటుంబసభ్యులు

Padmavathi Ads, Ph: 339500

## పి.సి.సి.

మొదటి పేజీ తరువాత

ఇద్దరు నెల్లూరీయులకు మాత్రం స్థానం లభించింది. వారిద్దరు కూడా మహిళలు కావడం గమనార్హం. ఉపాధ్యక్షురాలిగా నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ, కార్యవర్గ సభ్యురాలిగా పనబాక లక్ష్మి నియమితులయ్యారు. లక్ష్మికి ఇది డబుల్ ప్రమోషన్ క్రింద లెక్క. నాలుగురోజుల క్రితం ఆమె జాతీయ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలైనారు; ఇప్పుడు పిసిసిలో స్థానం సంపాదించారు. భూమి చుట్టు తిరిగే కంటే శివుడి చుట్టు గిరికీ కొట్టడం సులభం అన్నరహస్యం పనబాక లక్ష్మి బాగా గ్రహించారు. ఆమె నేర్పు జిల్లాలో మరెవరికీ రాలేదు. జనార్ధనరెడ్డి గారిని ప్రసన్నుడ్ని చేసుకుంటే ఫలితం ఎట్లా వుంటుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ.

రెండు పేర్లు జనార్ధనరెడ్డి వ్రాసినవే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన ఎంపిక పట్ల ఎవరు బహిరంగంగా వ్యతిరేకత వ్యక్తం చేయనప్పటికి, లోలోపల మాత్రం ఇది అసంతృప్తి రాజేసిన విషయమే ననడం. పిసిసి కార్యవర్గం అజాగళ స్థనం వంటిదని అందరికీ తెలుసు. అందువల్లే ఎవరు పెద్దగా ప్రయత్నం చేయలేదు. సాంప్రదాయకంగా చేవూరి దేవకుమార్‌రెడ్డి, పసల పెంచలయ్య వంటి వారిని ఈ కార్యవర్గంలో ఇరికిస్తున్నారు జనార్ధన రెడ్డి గారు. వారిదొక ధోరణి; వస్తే అదృష్టం లేకుంటే దురదృష్టం అని సరిపెట్టుకోవడం తప్ప స్వంత ప్రయత్నం అంటు వుండదు. ఆనం సోదరులు, అల్లూరు విష్ణు, ఉదయగిరి మేకపాటి శేఖరరెడ్డి తదితరులకు మాత్రం ఇది అసంతృప్తి కల్గించే పరిణామం. మొన్నటి పంచాయతీ ఎన్నికలలో వారు చాలా కష్టపడి పని చేశారు, పార్టీ పరువు కాపాడారు. అందుకు ఏదో ఒక రూపంలో గుర్తింపు లభించి వుంటే బాగుండేది. వీరిలో ఎవరినైనా ఈ పదవుల కోసం స్వంత ప్రయత్నాలు చేశారో లేదో తెలియదు. తిరుపతి మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం తనకు పార్టీలో ఏదో ఒక స్థానం కావాలని చాలానే ఆశపడ్డాడు. అతడికీ ఆశాభంగం తప్పలేదు. నెల్లూరుజిల్లా వరకు కాంగ్రెస్ పార్టీ పేర్లు వ్రాసే అర్హత జనార్ధనరెడ్డి కలం ఒక్కదానికే వుందని ఢిల్లీ పెద్దల నిర్ణయం. ఆయనే కొంచెం పెద్ద మనసు చేసుకొని, పంచాయతీ ఎన్నికలలో పార్టీ కోసం ప్రాకులాడిన వారిలో ఒకరిద్దరికైనా అవకాశం కల్పించి వుంటే ఆయన గౌరవం పెరిగి వుండేది; పార్టీలోను ఉత్సాహం కల్గేది.





అనిల్ డయాబెటిస్ సెంటర్ దశమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతున్న డాక్టర్ అనిల్, వేదికపై డాక్టర్లు వై. విజయచంద్రా రెడ్డి (చెన్నై), ఉషాబాల (హైదరాబాద్), ప్రొఫెసర్ ఎస్.ఆర్. సుబ్రహ్మణ్యం (చెన్నై) వున్నారు.

## జిల్లావార్తలు

8వ పేజీ తరువాత

### రెండు మండలాలకు న్యాయం చేయని ఎఇ

తోటపల్లిగూడూరు, వెంకటాచలం మండలాలకు వాటర్ వర్క్స్ ఎఇ ఒక్కరే కావడంతో రెండుచోట్ల ఆయన సక్రమంగా బాధ్యతలు నిర్వహించలేకున్నారు. వరకవిపూడిలో నీటి సమస్యతో గ్రామస్తులు సతమతమవుతుంటే వాటర్ బేస్ రొయ్యల కంపెనీ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుంది. ఇస్కపాళెం, తోటపల్లిగూడూరుల్లో వాటర్ ట్యాంకుల మోటార్లు కాలిపోయి ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఈ ఎఇని ఏదో ఒక మండలానికి వాటర్ వర్క్స్ ఎఇగా పరిమితం చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

జమీన్‌రైతు
చందా
సంవత్సరానికి రూ.100లు
విదేశాలకు రూ.650లు

మా ప్రియమిత్రునికి విజయాభివందనములు



నేదురుమల్లి జనార్ధన రెడ్డి, M.P.
నరసారావుపేట



నేదరుమల్లి రాజ్యలక్ష్మి M.L.A.,
వెంకటగిరి



పి. జనార్ధన్ రావు, సర్పంచ్
తిమ్మన్నగారిపాలెం
పార్టనర్, డీలక్స్ రీట్రేడింగ్ కంపెనీ
గూడూరు

మా ఆత్మబంధువు, ప్రియమిత్రుడు మరియు కాంగ్రెస్ పార్టీ బలపరచిన

శ్రీ పి. జనార్ధన్‌రావు గారిని

చిల్లకూరు మండలం, తిమ్మన్నగారిపాలెం గ్రామ సర్పంచ్‌గా మండలంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఓటరు మహాశయులకు, గ్రామ పెద్దలకు, యూత్ కాంగ్రెస్ నేతలకు మరియు అహర్నిశలు కృషిచేసిన స్నేహితులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ... కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ నేదురుమల్లి పద్మనాభరెడ్డి, AICC సభ్యులు, శ్రీ వేమారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, శ్రీ ఎరటపల్లి జానకిరామి రెడ్డి, శ్రీ మేడా వెంకురెడ్డి గార్ల సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఆశిస్తూ, మా ప్రియమిత్రుడు భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ

హృదయపూర్వక శుభాకాంక్షలతో ...



కె. మధు, మేనేజింగ్ పార్టనర్
డీలక్స్ & యస్.యస్. డీలక్స్ రీట్రేడింగ్,
బైపాస్ రోడ్డు, గూడూరు, ఫోన్ : 51489

... Offset Printing at Zaminryot Press, Nellore.